ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ. 09.04.2026 సమయం. 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. అస్సాం, కేరళ రాష్ట్రాలతో పాటు పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ కొద్ది సేపటి క్రితం ప్రారంభమైంది.

2. బిజెపి సీనియర్ నాయకుడు, ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు పశ్చిమ బెంగాల్ లోని హల్దియాలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారు.

3. దేశీయ విమానయాన సంస్థల కోసం కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్ మోహన్ నాయుడు పలు రాయితీలను ప్రకటించారు.

4. ఐపీఎల్ క్రికెట్‌లో భాగంగా నిన్న రాత్రి ఢిల్లీలో జరిగిన మ్యాచ్ లో గుజరాత్ టైటాన్స్ కేవలం ఒక్క పరుగు తేడాతో ఢిల్లీ క్యాపిటల్స్ పై విజయం సాధించింది.

**ASSEMBLY POLLS**

అస్సాం, కేరళ రాష్ట్రాలతో పాటు పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ కొద్ది సేపటి క్రితం ప్రారంభమైంది. అస్సాంలోని మొత్తం 126 స్థానాలకు, కేరళలోని 140 స్థానాలకు, పుదుచ్చేరి లోని 30 స్థానాలకు ఒకే దశలో ఓటింగ్ నిర్వహిస్తున్నారు. ఉదయం 7 గంటలకు ప్రారంభమైన పోలింగ్ సాయంత్రం 6 గంటల వరకు కొనసాగుతుంది. ఎన్నికలు స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా, ప్రశాంతంగా జరిగేలా ఎన్నికల సంఘం విస్తృత ఏర్పాట్లు చేసింది.

కేరళలో 140 అసెంబ్లీ స్థానాలకు మొత్తం 883 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. రాష్ట్రంలో 2 కోట్ల 71 లక్షల మంది ఓటర్లు ఉండగా, 30 వేల 495 పోలింగ్ బూత్‌లను ఏర్పాటు చేశారు. 76 వేల మంది సిబ్బందితో పాటు 160 కంపెనీల కేంద్ర బలగాలతో కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేశారు. పోలింగ్ సందర్భంగా రాష్ట్రంలో ఈరోజు సెలవు ప్రకటించారు.

పుదుచ్చేరిలో 294 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. ఇక్కడ ఏర్పాటు చేసిన 1,099 పోలింగ్ కేంద్రాలలో 209 సమస్యాత్మకమైనవిగా, ఐదు అత్యంత సమస్యాత్మకమైనవిగా గుర్తించారు. ప్రశాంతమైన పోలింగ్ కోసం మైక్రో అబ్జర్వర్లతో పాటు అదనపు కేంద్ర సాయుధ పోలీసు బలగాలను మోహరించారు. ఈసారి ఓటింగ్ 90 శాతానికి పైగా నమోదవుతుందని ముఖ్య ఎన్నికల అధికారి పి. జవహర్ ధీమా వ్యక్తం చేశారు.

అస్సాంలో 126 స్థానాలకు 663 మంది పురుషులు, 59 మంది మహిళలతో సహా మొత్తం 722 మంది అభ్యర్థులు పోటీ పడుతున్నారు. రాష్ట్రంలో 2 కోట్ల 5 లక్షల మందికి పైగా ఓటర్లు ఉండగా, 18-19 ఏళ్ల వయస్సు గల 6 లక్షల 4 వేల మంది యువ ఓటర్లు తొలిసారిగా ఓటు హక్కును వినియోగించుకుంటున్నారు. పారదర్శకత కోసం అన్ని కేంద్రాలలో వెబ్‌కాస్టింగ్ సౌకర్యం కల్పించారు.

**NSD**

**PM-WB VISIT**

బిజెపి సీనియర్ నాయకుడు, ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు పశ్చిమ బెంగాల్ లోని హల్దియాలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారు. ప్రధానమంత్రి హల్దియా టౌన్‌షిప్‌లో జరిగే బహిరంగ సభలో ప్రసంగిస్తారు. ఆ తర్వాత అసన్సోల్, బీర్భూమ్ లోని సూరిలో జరిగే ర్యాలీలలో పాల్గొంటారు. మరోవైపు బిజెపి నాయకుడు, కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనేందుకు నిన్న రాత్రి బెంగాల్ చేరుకున్నారు. ఈరోజు చౌహాన్ - సింగూర్ వెళ్ళి అక్కడ రైతు సదస్సులో పాల్గొంటారు. అనంతరం కోల్‌కతాలోని జాతీయ లైబ్రరీలో స్వర్ణకారుల సమ్మేళనానికి హాజరవుతారు. బిజెపి జాతీయ అధ్యక్షుడు

నితిన్ నబిన్ ఈ ఉదయం సిలిగురి నుండి మాల్దాకు వెళతారు. మధ్యాహ్నం స్థానిక క్రీడా క్లబ్‌లతో సమావేశం నిర్వహించి, ఉత్తర దినాజ్‌పూర్‌లోని చాకులియాలో బహిరంగ సభను ఉద్దేశించి ప్రసంగిస్తారు. సాయంత్రం ఢిల్లీకి బయలుదేరి వెళతారు.

**NSD**

**NEW RAJNATH- GOM MEETING**

న్యూఢిల్లీలో నిన్న పశ్చిమాసియా వ్యవహారాలపై ఏర్పాటైన మంత్రుల బృందం 3వ సమావేశానికి రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షత వహించారు. ఈ ప్రాంతంలో మారుతున్న పరిస్థితుల దృష్ట్యా తీసుకుంటున్న చర్యలను మంత్రి సమీక్షించారు. ఏపైనా అనుకోని పరిస్థితులు ఎదురైతే వాటిని సమర్థవంతంగా ఎదుర్కోవడానికి అన్ని విభాగాలు సంసిద్ధతను, సమన్వయాన్ని పాటించాలని ఆదేశించారు. పశ్చిమాసియాలో జరుగుతున్న ఘర్షణల ప్రభావం ప్రజలపై పడకుండా జాగ్రత్తలు తీసుకుంటూనే, దేశ వ్యాప్తంగా ఎల్పీజీ, పెట్రోల్, డీజిల్, ఎరువులు, ఇతర నిత్యావసర వస్తువుల సరఫరాకు అంతరాయం కలగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని రక్షణ మంత్రిత్వ శాఖ తెలిపింది. గత 40 రోజులలో హార్ముజ్ జలసంధి నుండి అత్యధిక సంఖ్యలో నౌకలను భారత్ సురక్షితంగా బయటకు తీసుకువచ్చిందని ఈ సమావేశంలో తెలిపారు.

**NSD**

**GOVT - AIRLINES**

కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్ మోహన్ నాయుడు దేశీయ విమానయాన సంస్థల కోసం పలు రాయితీలను ప్రకటించారు. వీటిలో ల్యాండింగ్, పార్కింగ్ ఛార్జీలపై 25 శాతం రాయితీ ఉంది. ప్రపంచ వ్యాప్తంగా ముడి చమురు ధరల హెచ్చుతగ్గుల వల్ల విమాన ఇంధనం ధరలు భారీగా పెరగడంతో విమానయాన రంగంపై పడుతున్న ఖర్చుల భారాన్ని తగ్గించడానికి, ప్రయాణికులకు విమాన ప్రయాణం అందుబాటులో ఉండేలా చూడడానికి ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ తగ్గింపు తక్షణమే అమలులోకి వచ్చి మూడు నెలల పాటు కొనసాగుతుంది. అదేవిధంగా, దేశవ్యాప్తంగా ఉన్న ఇతర విమానాశ్రయాలలో కూడా ఇదే

రకమైన తగ్గింపును అమలు చేయాలని ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియాను ఆదేశించారు. ఈ చర్య వల్ల మూడు నెలల కాలంలో విమానయాన సంస్థలకు సుమారు 400 కోట్ల రూపాయల వరకు ఖర్చులు తగ్గుతాయని ప్రభుత్వం అంచనా వేస్తోంది.

**NSD**

**JAISHANKAR-VISIT**

విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్ ఈరోజు నుంచి మారిషస్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ పర్యటనకు బయలుదేరి వెళతారు. పర్యటనలో భాగంగా మొదట మంత్రి మారిషస్‌లో జరిగే 9వ హిందూ మహాసముద్ర సమ్మేళనంలో పాల్గొంటారు. ఈ సందర్భంగా జైశంకర్ మారిషస్ నాయకత్వంతో సమావేశమై, రెండు దేశాల మధ్య ఉన్న ద్వైపాక్షిక సంబంధాలను సమీక్షిస్తారు. అలాగే ఈ సమ్మేళనంలో కీలక ప్రసంగం చేస్తారు. పర్యటన రెండవ భాగంలో మంత్రి ఈనెల 11, 12 తేదీల్లో యూఏఈలో పర్యటిస్తారు. అక్కడ యూఏఈ నాయకత్వంతో సమావేశమై, రెండు దేశాల మధ్య ఉన్న సన్నిహిత సహకారాన్ని సమీక్షించడంతో పాటు సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడంపై చర్చిస్తారు.

**NSD**

**MANOHAR- BHUTAN**

కేంద్ర విద్యుత్ శాఖ మంత్రి మనోహర్ లాల్ జలవిద్యుత్ రంగంలో భారత్-భూటాన్ సహకారాన్ని బలోపేతం చేసేందుకు ఈరోజు నుండి నాలుగు రోజుల పాటు భూటాన్‌లో పర్యటిస్తారు. ఈ పర్యటనలో భాగంగా మంత్రి ద్వైపాక్షిక జలవిద్యుత్ ప్రాజెక్టుల పురోగతిని సమీక్షిస్తారని విద్యుత్ మంత్రిత్వ శాఖ తెలిపింది. భారత్-భూటాన్ ఇంధన సహకార ఒప్పందంలో ప్రధానమైన పునాత్సంగ్ ఛు-I, పునాత్సంగ్‌ఛు-II జల విద్యుత్ ప్రాజెక్టుల గురించి సమీక్షస్తారు. స్వచ్ఛమైన ఇంధన రంగంలో సహకారాన్ని పెంచడం, సరిహద్దుల మధ్య విద్యుత్ వాణిజ్యాన్ని మెరుగుపరచడం, భూటాన్ సామాజిక-ఆర్థిక అభివృద్ధికి మద్దతు ఇవ్వడం వంటి అంశాల్లో ఇరు దేశాలు కట్టుబడి ఉన్నాయి.

**NSD**

**IPL**

ఐపీఎల్ క్రికెట్‌లో నిన్న రాత్రి ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలో జరిగిన మ్యాచ్ లో గుజరాత్ టైటాన్స్ కేవలం ఒక్క పరుగు తేడాతో ఢిల్లీ క్యాపిటల్స్ పై విజయం సాధించింది. 210 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఢిల్లీ క్యాపిటల్స్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 209 పరుగులు చేసింది. ఢిల్లీ క్యాపిటల్స్ తరపున కె.ఎల్. రాహుల్ 92 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలిచారు. గుజరాత్ టైటాన్స్ బౌలర్లలో రషీద్ ఖాన్ మూడు వికెట్లు పడగొట్టగా, ప్రసిద్ధ్ కృష్ణ రెండు వికెట్లు, మహమ్మద్ సిరాజ్ ఒక వికెట్ తీశారు. రషీద్ ఖాన్ 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్'గా ఎంపికయ్యారు. అంతకుముందు టాస్ గెలిచి బ్యాటింగ్ చేసిన గుజరాత్ టైటాన్స్ ఇరవై ఓవర్లలో నాలుగు వికెట్ల నష్టానికి 210 పరుగులు చేసింది. కెప్టెన్ శుభ్‌మన్ గిల్ 70 పరుగులతో రాణించగా, వాషింగ్టన్ సుందర్ 55 పరుగులు చేశారు.

ఇక ఈరోజు కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్ లో జరగనున్న మ్యాచ్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్, లక్నో సూపర్ జెయింట్స్ తలపడతాయి. ఈ మ్యాచ్ సాయంత్రం 7 గంటల 30 నిమిషాలకు ప్రారంభమవుతుంది.

**NSD**

**IMD-WEATHER**

ఈశాన్య రాష్ట్రాల్లో ఈరోజు భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ తెలిపింది. అస్సాం, మేఘాలయ రాష్ట్రాల్లో ఈరోజు ఉరుములు, మెరుపులతో కూడిన వడగళ్ల వానలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఒడిశా, జార్ఖండ్, జమ్మూ కాశ్మీర్, లడఖ్, పశ్చిమ బెంగాల్, సిక్కిం రాష్ట్రాల్లో రేపటి వరకు ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులు వీస్తాయని ఆ శాఖ తెలిపింది.

**NSD**

**SHUKLA :: GOPAL MP-I 09.04.2026**

**ASSEMBLY POLLS**

Polling for Assembly elections in Assam, Keralam, and Union Territory of Puducherry will be held today. Voting will be held for all 126 seats in Assam, 140 in Keralam and 30 seats in Puducherry in a single phase. Polling will begin at 7 AM and continue till 6 PM. Elections Commission has made eleborate arrangements to ensure free, fair, and peaceful polling.

In Keralam, a total of 883 candidates are in the fray for 140 assembly seats. The state has an electorate of 2 crore 71 lakh voters. As many as 30,495 polling booths have been set up, of which 2,040 have been identified as sensitive. Tight security arrangements are in place, with around 76,000 personnel deployed across the state, supported by 160 companies of central forces. A public holiday has been declared in the state today in connection with the polling.

In Puducherry, 294 candidates are contesting the assembly elections. Out of the 1,099 polling stations set up across Puducherry, 209 have been identified as vulnerable and five as critical. Micro observers along with additional Central Armed Police Forces have been deployed at these locations to ensure peaceful polling. Special theme-based polling stations reflecting the culture and heritage of Puducherry have been set up. 30 all-women managed pink polling stations, 15 youth-managed stations and two polling stations managed entirely by persons with disabilities have also been established. All polling stations are equipped with webcasting facilities and assured minimum amenities. Puducherry Chief Electoral Officer P. Jawahar expressed confidence that the voter turnout will exceed 90 per cent this time, compared to 82.2 per cent recorded in the 2021 Assembly elections.

In Assam, 722 candidates, including 663 men and 59 women, are in the fray for 126 seats. The state has over 2.5 crore electors, with a near-equal gender distribution. Over 6.4 lakh young voters in the 18-19 age group will be exercising their franchise for the first time. A total of 31 thousand 490 polling stations have been set up across the state. Of these, 4,021 will be managed entirely by women, reflecting a strong push towards gender inclusion. Webcasting facilities have been arranged in all polling stations to ensure transparency and smooth conduct of the election process. Meanwhile, today is the last day for withdrawal of nominations for single phase polling in Tamil Nadu and first phase of voting in West Bengal. Today is also the last day for filing of nominations for the second phase of polling in West Bengal.

Counting of votes for all four states and the Union Territory will take place on the 4th of next month.

**CB/BIBIN S NATH/RAKESH DOLEY/SMITHY M PALLURUTHY/MAIL/0432**

**JEETENDRA:MS NP-I 08.04.2026**
**PM-WB VISIT**

Senior BJP leader and Prime Minister Narendra Modi is scheduled to arrive in Haldia on Thursday for the election campaign. Prime Minister will reach Haldia to address a public rally at Haldia Township, followed by rallies in Asansol and Suri, Birbhum. Meanwhile, BJP leader and Union Agriculture Minister Shivraj Singh Chouhan is arriving in the Bengal tonight to participate in party programs.On Thursday Sri Chouhan will head to Singur to attend a farmers' meeting, followed by a convention of the Swarnakar community at the National Library in Kolkata. He is scheduled to depart for Madhya Pradesh from Kolkata airport in the evening. Additionally, BJP National President Nitin Nabin will travel from Siliguri to Malda on Thursday morning. Upon arrival, he will hold a meeting with local sports clubs in the afternoon before addressing a public rally in Chakulia, North Dinajpur. He is slated to depart for Delhi via Bagdogra in the evening.

**<><><>KALYAN LAHA/KOLKATA/MAIL/2257HRS**

**SHUKLA MP-I 09.04.2026**
**GOVT - AIRLINES**

Union Civil Aviation Minister Ram Mohan Naidu has announced a series of relief measures for domestic airlines, including a 25 percent reduction in landing and parking charges. The move is aimed at easing operational cost pressures on Indian carriers and ensuring that air travel remains affordable for passengers despite rising global fuel prices. The Ministry of Civil Aviation (MoCA) said the aviation sector has been impacted by a sharp increase in Aviation Turbine Fuel (ATF) prices due to global crude oil volatility. As part of the latest intervention, the Ministry has directed the Airports Economic Regulatory Authority (AERA) to reduce landing and parking charges by 25 percent at all major airports for domestic flights. The reduction has come into force with immediate effect and will remain in place for three months. Similarly, the Airports Authority of India (AAI) has been instructed to implement the same reduction at non-major airports across the country. The government estimates that the move will reduce airlines' expenses by approximately 400 crore rupees over the three-month period. Speaking on the decision, Mr Naidu said the government's priority is to maintain stability in the aviation sector while ensuring affordability and convenience for passengers. He added that the measures are part of a broader strategy to support airlines in managing rising costs without significantly increasing airfares. The Ministry said it is in constant consultation with stakeholders, including airlines, airport operators, and regulators, to monitor the situation and take timely action. It also clarified that any revenue shortfall faced by airports due to

the reduced charges will be adjusted during future tariff determinations.

**PIB/CB/0605**

**SHUKLA MP-I 09.04.2026**

**JAISHANKAR-VISIT**

External Affairs Minister Dr. S. Jaishankar will be on a visit to Mauritius and United Arab Emirates beginning today. In the first leg of his tour, Dr Jaishankar will visit Mauritius to participate in the 9th Indian Ocean Conference. During his visit, the External Affairs Minister will meet the leadership of Mauritius and review the entire spectrum of bilateral ties. He will also deliver the keynote address at the 9th Indian Ocean Conference. On the sidelines, Dr Jaishankar is expected to hold discussions with counterparts from other participating nations. The visit underscores India's Neighbourhood First policy, Vision MAHASAGAR, and commitment to the Global South. In the second leg of his visit, the External Affairs Minister will visit the United Arab Emirates from 11 to 12 of this month. During the visit, Dr Jaishankar will meet the leadership of the UAE to review close cooperation and deepen the Comprehensive Strategic Partnership between the two countries.

**CB/AKSHIT/0442**

**JEETENDRA:MS NP-I 08.04.2026**

**NEW RAJNATH- GOM MEETING**

Defence Minister Rajnath Singh today chaired the third meeting of the Group of Ministers on West Asia in New Delhi and reviewed measures in view of the evolving situation in the region. Chairing the meeting, the Minister directed all departments to maintain a high level of preparedness, coordination and resilience to effectively deal with any eventuality. The Defence Ministry said that the government is ensuring uninterrupted availability of LPG, petrol, diesel, fertilisers and other essential commodities across the country, while taking steps to safeguard citizens from the impact of the conflict.

It added that during the meeting, it was highlighted that India has ensured the evacuation of the highest number of vessels from the Strait of Hormuz over the past 40 days. It noted that eight LPG vessels carrying around 340 thousand metric tonnes, equivalent to nearly 11 days of India's import requirement, have safely transited the route, strengthening the country's energy security. Further, the Ministry assured that LPG supply continues smoothly across the country with no reports of shortages.

The Ministry also added that the government is also promoting Piped Natural Gas connections to reduce dependence on LPG, with over three lakh new connections added. It highlighted that Adequate buffer stocks of rice and wheat

are available for the Public Distribution System and emergency needs, and the Food Corporation of India stands ready to release additional stocks to stabilise prices if required.

**<><>PRIYA/ISHANI/2237HRS**

**JEETENDRA:MS NP-I 08.04.2026**

**PIYUSH - INDIA US**

Commerce and Industry Minister Piyush Goyal today stated that India and the United States share one of the world's most consequential economic partnerships, forged on shared democratic values. Speaking at the launch event of the India-US Trade Facilitation Portal, the Union Minister said India-US partnership is special and bilateral trade is growing rapidly. He said todays launch is a timely and forward looking step which reflects the depth of the partnership.

**(S/B PIYUSH GOYAL**
**https://x.com/PTI_News/status/2041898639753396581?s=20 )**

Foreign Secretary Vikram Misri along with Ambassador of India to the US, Vinay Kwatra launched the India-US Trade Facilitation Portal. The portal is another step in the direction of unlocking the full potential of trade between India and US.

**<><>Suparna/2150HRS**

**JEETENDRA:MS NP I 08.04.2026**

**MANOHAR- BHUTAN**

Minister of Power Manohar Lal will be on a four day visit to Bhutan from tomorrow to strengthen India- Bhutan Cooperation in hydropower sector. The Ministry of Power said that during the visit, the Minister will review the progress of key bilateral hydropower projects. These projects include the Punatsangchhu-I and Punatsangchhu-II hydroelectric projects, which are central to the India-Bhutan energy cooperation framework. The visit underscores the shared commitment of both countries to deepen cooperation in clean energy, enhance cross-border power trade, and support Bhutan's socio-economic development.

**SHIVANG/SUPARNA/2153HRS**

**SHUKLA MP-II 09.04.2026**
**IPL**

In IPL Cricket, Gujarat Titans beat Delhi Capitals by just one run at the Arun Jaitley Stadium in Delhi last night. Chasing a target of 210 runs, Delhi Capitals made 209 runs for the loss of eight wickets in the stipulated twenty overs. For Delhi Capitals, K L Rahul with 92 was the top scorer. For Gujarat Titans, Rashid Khan scalped three wickets, Prasidh Krishna took two wickets and Mohammed Siraj claimed a wicket. Rashid Khan was declared Player of the Match. Batting First, Gujarat Titans made 210 runs for the loss of four wickets in the stipulated twenty overs. Skipper Shubman Gill with 70 was the top scorer for Gujarat Titans while Washington Sundar scored 55. For Delhi Capitals, Mukesh Kumar scalped two wickets.

In today's match, Kolkata Knight Riders will take on Lucknow Super Giants at Eden Gardens, Kolkata. The match will start at 7:30 in the evening.

**NET/0405**

**SHUKLA MP-I 09.04.2026**
**IMD-WEATHER**

The India Meteorological Department (IMD) has forecast heavy rainfall over Northeastern states today. Thunderstorms and hailstorms will prevail over Assam and Meghalaya for the day. The Met Department has predicted thunderstorms and lightning over Odisha, Jharkhand, Jammu and Kashmir, Ladakh, Sub Himalayan West Bengal and Sikkim until tomorrow. Similar conditions will also prevail over Arunachal Pradesh, Bihar, Chhattisgarh, Gangetic West Bengal, Himachal Pradesh and Uttarakhand today. Meanwhile, Coastal Karnataka, Kerala, Mahe, Tamil Nadu, Puducherry and Karaikal will experience hot and humid weather today. IMD has said that overall day temperatures will remain below normal to near normal over most part of Northwest, Central and East India during the next four days.

**<><>RISHU/0612**